నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT
# కరీంనగర్
మంగళవారం 17 అక్టోబర్ 2023 | TUESDAY, OCTOBER 17, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES



కరీంనగర్: మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

## తెలంగాణను కాపాడుకోవాలి

..వివరాలు 12లో

- ఎన్నికల్లో మనం తప్పు చేస్తే భవిష్యత్ తరాలు అంధకారం
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత గొప్పగా పని చేస్తా
- కాంగ్రెస్ పార్టీ హామీలకే పరిమితం
- మంత్రి గంగుల కమలాకర్
- కరీంనగర్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం






సిరిసిల్ల: సిద్ధమవుతున్న సభావేదిక

- సమైక్య పాలనలో ఉరిసిల్లగా ముద్ర
- సిరిసిల్లను సిరులకు నిలయంగా మార్చి చూపిస్తానని ఆనాడే చెప్పిన అధినేత
- బంగారు తెలంగాణ చూసేందుకు బతికుండాలని నేతన్నలకు విజ్ఞప్తి
- స్వరాష్ట్రంలో సిరిశాలగా మార్చిన సీఎం
- ఇచ్చిన ప్రతి హామీ వంద శాతం అమలు
- కండ్ల ముందు ప్రగతి ఫలాలు
- వస్త్ర పరిశ్రమకు జీవం.. ఆగిన ఆత్మహత్యలు
- మెట్ట ప్రాంతాన్ని అభిషేకిస్తున్న కాళేశ్వరం జలాలు
- నేడు సిరిసిల్లకు కేసీఆర్ రాక
- ప్రజా ఆశీర్వాద సభకు భారీ ఏర్పాట్లు

### మాటిచ్చి.. సిరుల సిరిసిల్లగా మార్చి..

# ప్రజా ఆశీర్వాదం కోసం

## నేడు కార్మిక క్షేత్రంలో ప్రగతి ప్రదాత కేసీఆర్ సభ

..IVలో

*2014, 2018* ఎన్నికల సమయంలో చెప్పినట్టుగానే సీఎం కేసీఆర్, సిరిసిల్లను సిరుల ఖిల్లాగా మార్చారు. ఉద్యమ సమయం నుంచి నాటి ఎన్నికల వరకు ఇచ్చిన ప్రతి హామీనీ వంద శాతం అమలు చేయడమే కాదు, మంత్రి కేటీఆర్ కృషితో ప్రగతి ఫలాలను కండ్ల ముందు ఆవిష్కరించారు. నాటి సమైక్య పాలనలో ఆకలిచావులు, ఆత్మహత్యలతో ఉరిసిల్లగా పడిన ముద్రను తొలగించడమే కాదు, కుదేలైన వస్త్ర పరిశ్రమకు జీవం పోశారు. 'నేతన్నల్లారా మీరు ఆత్మహత్యలు చేసుకోవద్దు. బంగారు తెలంగాణ చూసేందుకు బతికుండాలి' అని ఆనాడు విజ్ఞప్తి చేసిన ఆయన, నేడు నేత కార్మికులకు భరోసా కల్పించారు. కరువుతో తండ్లాడిన మెట్టప్రాంతాన్ని కాళేశ్వర జలాలతో అభిషేకించారు. సిరిసిల్లను కొత్తగా జిల్లాగా ఏర్పాటు చేసి అభివృద్ధిని పరుగులు పెట్టించారు. ఇప్పుడు మరోసారి ప్రజల ఆశీర్వాదం కోసం వస్తున్నారు. మంగళవారం సిరిసిల్ల గడ్డపై నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొననుండగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నేతృత్వంలో భారీ ఏర్పాట్లు చేశారు.

**- కరీంనగర్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ రాజన్న సిరిసిల్ల (నమస్తే తెలంగాణ)**



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి కేటీఆర్



శంకరపట్నం: పార్టీలో చేరిన మహిళలతో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

..12లో

## కారు జోరును ఆపడం ఎవరితరం కాదు

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్
- బీఆర్ఎస్‌లో చేరిన లింగాపూర్ ఎంపీటీసీ లతారాజిరెడ్డి దంపతులు, మరో 150 మంది



గంగాధర: మాట్లాడుతున్న సుంకె రవిశంకర్

## మానవీయకోణంలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అట్టర్ ఫ్లాప్
- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

..3లో

## హుజూరాబాద్ బీజేపీకి బిగ్ షాక్

- బీఆర్ఎస్‌లో ఈటల ముఖ్య అనుచరులు
- వారి వెంటనే మరో 200 మంది యూత్ నాయకులు, కార్యకర్తల చేరిక
- ఆహ్వానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి

..12లో



హుజూరాబాద్‌టౌన్: ఈటల ముఖ్య అనుచరుడు జవ్వాజి కుమారస్వామికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి